

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం | 25 ఆగస్టు 2025 | పేజీలు 8





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## నగరం మండలంలో స్వామిత్వ సర్వే నిర్వహణ

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 27 గ్రామ పంచాయితీలకు గాను 25 గ్రామ పంచాయితీల్లో స్వామిత్వ సర్వే నిర్వహిస్తున్నారని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పూడివాడ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆయా సచివాలయ, గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్ళి (పీపీఎం) ప్రాపర్టీ పాకెట్ మెంబర్ ద్వారా ఇంటి కొలతలు, ఖాళీ స్థలం కొలతలు తీస్తారన్నారు. ఈ సర్వే శాటిలైట్ ద్వారా తీయబడిన కొలతలు పొందుపర్చి ఉంటాయని, ప్రస్తుతం ఉన్న కొలతలకు ఈ కొలతలకు వ్యత్యాసాలు ఏమైనా ఉంటే సిబ్బంది సరిచేసి నమోదు చేస్తారన్నారు. తద్వారా ఇంటి యజమానికి ప్రభుత్వం నుంచి పూర్తి హక్కుతో కూడిన ధృవీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. మండలంలోని నగరం, పెదపల్లి గ్రామ పంచాయితీలు మినహా మిగిలిన 25 గ్రామ పంచాయితీల్లోని ఇంటి యజమానులు తమ ఇంటికి సంబంధించిన పత్రాలు చూపించి స్వామిత సర్వేకి సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస రావు కోరారు. ఆయా సచివాలయ, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి : ఎస్సై

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ గేట్ సెంటర్ వద్ద వాహనాలను చందోలు ఎస్సై వెంకట శివకుమార్ తనిఖీలు చేశారు. వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట ఏ ఎస్ ఐ.రామయ్య, హెడ్ కానిస్టేబుల్ వేణు,సుబ్బారావు, కొండలరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## బిజెపి అధ్యక్షులు మాధవ్‌ను కలిసిన రమేష్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్‌ని వైజాగ్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పి.వి.ఎన్. మాధవ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పివిఎన్ మాధవ్ నాయకత్వంలో మరింత బలపడే విధంగా కృషి చేస్తామని అన్నారు.



## శాఖ గ్రంథాలయంలో 'చదవటం నాకిష్టం'

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవటం నాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వాహ కులు వర్ధన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కథలు, వ్యాసాలు, దినపత్రికలు ఇష్టపడి చదువుకొని జ్ఞానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు శాఖ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వర్ధన్ రాజు తెలిపారు.

# నిందితులకు దండన - పోలీసులకు అభినందన




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో లక్ష్మీపురం గ్రామంకు చెందిన మల్లెల రాజేష్ మరియు అతని ముఠా సభ్యులైన కావటి నాగరాజు, అన్నారెడ్డి ఇంద్ర బబ్లు, మల్లెల మౌనిక, చిన్నబోతుల చంటి అనువారు విజయవాడకు చెందిన ఎస్వీఆర్ ఎస్కె గోల్డ్ లిమిటెడ్ అనువారు సోషల్ మీడియాలో మీ బంగారం బ్యాంకులో తాకట్టు ఉంటే మేము వాటిని విడిపించి మార్కెట్ రేట్ ప్రకారం కొనుగోలు చేసి మా కమిషన్ తీసుకొని మిగిలిన డబ్బులు ఇస్తామని పేర్కొన్న యాడ్ చూసి, సదరు వ్యక్తులను మోసం చేయాలని ఉద్దేశంతో, విజయవాడకు చెందిన రెహమాన్ అనే వ్యక్తిని చీరాలకు పిలిపించి 4 లక్షల బంగారం బ్యాంక్ ఆఫ్ బరోడాలో తాకట్టు నందు ఉందని వాటిని విడిపించి డబ్బులు ఇవ్వాలని నమ్మబలికి, ఆ వ్యక్తిని వేటపాలెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని మల్లెల రాజేష్ ఇంటి వద్దకు 20 తేదీన తీసుకొని వెళ్లి కత్తులతో భయపెట్టి అతని వద్ద ఉన్న నాలుగు లక్షల రూపాయలు, అతని జేబులో ఉన్న వేల రూపాయలుతో పాటు అతని శ్యాంసంగ్ మొబైల్ తీసుకొని అతన్ని చంపటానికి కత్తితో ప్రయత్నించగా రెహమాన్ తప్పించుకొనగా, అతని నుదిటిపైనా గాయం అయినదని, అంతటా రెహమాన్ చీరాల గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేరి ఫిర్యాదు ఇవ్వగా వేటపాలెం ఎస్సై జనార్దన్ కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు తెలుపగా, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనల మేరకు, చీరాల ఎస్‌డిపిఓ ఎండి మొయిన్ ఆధ్వర్యంలో చీరాల రూరల్ సీఐ పి.శేషగిరి రావు వేటపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది ట్రైనింగ్ ఎస్సై జగజ్జీవన్ రావు, ఏఎస్ఐ కె.ప్రసాద్, ఏఎస్ఐ బి.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ జి.ప్రసాద్, బి.అచ్చయ్య, షేక్ బాజీత్, కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ ఆర్.శిరీష, సబ్ డివిజన్ క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ టీ.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ బి.బాలచంద్ర, వెంకటేశ్వర్లు (బృందం) సహాయంతో పైన వారిని పట్టుకుని ఆదివారం వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడం జరిగింది. నిందితుల వద్ద నుండి మూడు లక్షల రూపాయలు, హత్యాయత్నంకు పాల్పడిన రెండు కత్తులను ఆటోను వారి వద్ద నుండి రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి మోయిన్ ప్రెస్మీట్లో మాట్లాడుతూ నిందితులు గతంలో పలుకేసులలో ముద్దాయిలుగా ఉన్నారని కోరుకుంటూ ఫిర్యాదు దారుడైన రహమాన్ దగ్గర సుమారు నాలుగువేల రూపాయలతో పాటు 10000 బెదిరించి తీసుకున్నట్లు 1,10,000 ఖర్చు చేయగా మిగిలిన మూడు లక్షలు వారి వద్ద రికవరీ చేయడం జరిగిందని మీడియాకు తెలిపారు. ఈ దర్యాప్తు అతి త్వరగా ఛేదించినందుకు చీరాల, వేటపాలెం పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

# 'సూర్య' కథనానికి స్పందన





సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో పామూరు వెళ్లే రహదారికి సంభందించి శనివారం సూర్యదినపత్రికలో ప్రచురితమైన ప్రమాదకరంగా రహదారులు ప్రజల అవస్థలు కథనానికి స్పందించిన అధికారులు సూచనల మేరకు సర్పంచ్ శ్రీరాంపద్మావతి అధ్వర్యంలో ఆదివారం రహదారి మరమ్మతులు అదేవిధంగా డ్రైనేజీ కాలువల పూడికతీత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఎస్ పురం నుండి పామూరు వెళ్లే రహదారి గాలి మిషన్ దగ్గర నుండి పెట్రోల్ బంకుల వరకు ఉన్న గుంతలు కంకర డస్ట్ వేసి చదునుచేసి మరమ్మతులు చేపట్టారు. అదేవిధంగా డ్రైనేజీ కాలువలు పూడికతీసి మురుగునీరు రహదారిపై రాకుండా సక్రమంగా కాలువల ద్వారా ఊరిచివరకు పోయేలా జెసిబితో పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శ్రీరాం పద్మావతి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాసమస్యలపై కథనాలు ప్రచురించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కారానికి కృషిచేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి, బొబ్బూరి రమేష్, జె.లక్ష్మీదేవి, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), సంగిశెట్టి శ్రీనివాస్, సిహెచ్ శ్రీను, మహబూబ్ బాషా, రవి తదితరులు ఉన్నారు.

## అవయవ దాత నాగమనోహర్ లోహియా



వేటపాలెం, మేజర్‌న్యూస్: 'వరల్డ్ డొనేషన్ డే' సందర్భంగా ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెంలో ఆర్గాన్ డొనేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అవయవదాత పల్లపోలు నాగ మనోహర లోహియా మాట్లాడుతూ దేశంలో అనేకమంది అవయవాలు కోల్పోయిన వారు చాలా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వాటిలో ముఖ్యంగా కళ్ళు, గుండె, కిడ్నీలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని మనిషి ఎంత కాలం బ్రతికినా చనిపోయాక శరీరం ఉపయోగం లేకుండా పోతుందని అవయవాలు దానం చేయగలిగితే వాటిని కోల్పోయిన వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందనే తలంపుతో నేను నా బాడీని డొనేట్ చేయడానికి సిద్ధపడ్డానని సభాముఖంగా తెలుపుతూ, నాలాగే మరికొందరు ముందుకు వచ్చి తమ మరణానంతరం అవయవదానం చేయగలరని ఆశిస్తూ, మనం మరణించిన తర్వాత కూడా కొందరికి వెలుగు నిచ్చే అవకాశం అవయవదానం చేసిన దాతలకే దక్కుతుందని సూచిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించిన రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ ఎవి సురేష్ బాబు, సెక్రటరీ అక్కల చంద్రశేఖర్ రెడ్డి, చార్టెడ్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, ఫాస్ట్ ప్రెసిడెంట్ కొత్త శ్రీనివాసరావు, కారంజేటి శివ రామకృష్ణ, సభ్యులు పూట్ల వెంకటేశ్వర్లు, పద్మనాభం శ్రీనివాసరావు, ప్రోబస్ క్లబ్ ప్రెసిడెంట్ సుబ్బారావు, ప్రోబస్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.



## 35 మందికి వైద్య సేవలు

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పంచాయతీ పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించి 35 మందికి ఉచిత వైద్య పరిక్షలు చేశారు. ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డా.కంకణాల కృష్ణ మోహన్ వైద్యశాల సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. డా.కృష్ణ మోహన్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు అప్పుడప్పుడు షుగరు, బిపి పరీక్షలు చేయించుకుని రోగ నిర్ధారణ చేయించు కోవడం ముఖ్యమని అన్నారు. అందరూ ధ్యానం, యోగ వంటివి సాధన చేస్తూ ప్రశాంత జీవితం అలవాటు చేసుకోవాలని అన్నారు. దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా పరిక్షలు చేయించు కుంటూ మందులు వాడటం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ డాక్టర్ రావెళ్ళ రాజారావు దంపతులు, గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, రావెళ్ళ చెంచయ్య, మానికొండ వెంకటేశ్వర్లు, వీరమోసు మస్తాన్ రావు, ఆరోగ్య శిబిర భవన దాత గుంటుపల్లి పద్మావతి, గ్రామ ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.



## వసంతరాయుడికి ఘన సన్మానం

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి మండల అధ్యక్షుడిగా నియమితులైనటువంటి అనకర్లపూడి గ్రామానికి చెందిన కొర్రపాటి వీర భోగ వసంతరాయుడను ఆదివారం పెరిదేపి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు రావిపాటి వెంకటరామయ్య, వసంతరాయుడిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో సన్మానించారు. వీరి వెంట చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఆరవ వార్డు సభ్యులు కాలే మల్లికార్జునరావు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## నేడు కలెక్టరేట్ ఆర్డీఓ ఎమ్మార్వో కార్యాలయాల్లో 'మీ కోసం'

సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ తోపాటు ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయం నందు, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. దానితో పాటుగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చు.

# ఏడాది పాలన సూపర్

-ఆర్థిక లోటులోనూ సూపర్ సిక్స్ పథకాలు అమలు
-రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్దపీట
- చంద్రన్న సుపరిపాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- ప్రతీ ఇంటికి వెళ్లి జగన్ మోసాన్ని, కూటమి పాలనను వివరించాలి
- బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి
- ఒంగోలు పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రులు సంధ్యారాణి డాక్టర్ స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్‌లో తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఒంగోలులో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, కూటమి ఎమ్మెల్యేలు, టిడిపి పార్టీ నేతలు అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరువురు మంత్రులు మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో ముందున్నామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. తల్లికి వందనం, శ్రీ శక్తి పథకం, దీపం పథకం, మెగాడీఎస్సీ, అన్నదాత సుఖీభవతో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించామని తెలిపారు.



కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో రెట్టింపు సంతృప్తి ఉందని ఈ సంతృప్తిని చూసి వైసిపి నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు. వైసిపి తప్పుడు ప్రచారాలను ఖండించకపోతే ప్రజలు అవి నిజమని నమ్మే ప్రమాదం ఉందని విష ప్రచారాలను ఖండిం చడంలో ప్రతి నాయకుడు కార్యకర్త ముందు ండాలని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజ నేయస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఒడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయకుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నర సింహారెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

















ఒంగోలు నగరంలోని రవి ప్రియా మాల్ ప్రాంగణంలో డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భళా గణేష్ పేరుతో ఆదివారం నిర్వహించిన వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీలల్లో గెలుపొందిన విజేతలకు కుటుంబ సభ్యులతో కలిసి బహుమతులను అందజేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్.

# రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. టంగుటూరులో ఆదివారం జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి డాక్టర్ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి సబ్సిడీతో యంత్ర పరికరాలు, విత్తనాలు, వ్యవసాయ రుణాలు, అన్నదాత సుఖీభవ లాంటి పథకాల ద్వారా రైతులకు మేలు చేసిందని తెలిపారు. ముసి, పాలేరు నదులకు సాగరు, వెలుగొండ నీళ్లతో నింపి సంవత్సరానికి రెండు పంటలు పండించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రైతులు పట్ల నిర్లక్ష్యం వహించి రైతులను గాలికి వదిలేసింది తెలిపారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులందరూ సమిష్టిగా కలిసి పనిచేసే సంఘానికి ఆదాయం వచ్చేలాగా కృషి చేయాలని తెలిపారు. రైతులందరికీ అందుబాటులో ఉండి రైతు సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు. సహకార పరపతి సంఘం ద్వారా వచ్చే ప్రభుత్వ ప్రయోజనాలను సంఘంలోని సభ్యులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. టంగుటూరు ప్రాంతంలోనే పలు రోడ్ల అభివృద్ధికి





రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే రోడ్లు నిర్మిస్తామని మంత్రి డాక్టర్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా పరపతి సంఘం అధ్యక్షులుగా మక్కెన హరిబాబు, సభ్యులుగా కోటపాటి వెంకటేశ్వర్లు, ఎర్ర మోతు సుధాకర్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి డాక్టర్ స్వామిని పరపతి సంఘం అధ్యక్షులు, సభ్యులు శాలువా కప్పి పూల గుచ్చం ఇచ్చి సత్కరించారు. అలాగే మక్కెన హరిబాబును, కోటపాటి వెంకటేశ్వర్లును, ఎర్ర మోతు సుధాకర్ బాబులను మంత్రి డాక్టర్ స్వామి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, మాజీ టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మద్దిరాలు మమత, ఏఎంసీ డైరెక్టర్ తోకల భారతి, వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com







# 'ఒడా'కు 'సరైనోడు'



**నిరీక్షణ ఫలించింది. కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది. కూటమి ధర్మానికి విధేయునిగా ఉన్న షేక్ రియాజ్‌కు ఒడా పదవిని అప్పజెప్పి కూటమి ప్రభుత్వం ఆయన్ను గౌరవించింది. రాజకీయ నేపథ్యం లేని కుటుంబంలో జన్మనించి నేడు జనసేన పార్టీలో కీలక నేతగా ఎదిగిన షేక్ రియాజ్ నేటి తరానికి ఆదర్శం. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినప్పటికీ నమ్మిన మనిషిని, సిద్ధాంతాలను వదిలి పెట్టకుండా ప్రకాశం జనసేనలో తన రాజకీయ ప్రస్తానం చిరస్థాయిగా నిలిచిపోయేలా చేశారు. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎంకు అత్యంత అప్తుడు షేక్ రియాజ్ నేడు ఒడా ఛైర్మన్‌గా పాలనా పగ్గాలు చేపట్టనుండటంతో ప్రకాశం జనసేనలో జోష్ మరింతగా పెరిగింది.**

- కష్టానికి దక్కిన గౌరవం
- మెగా అభిమానిగా రాజకీయ ప్రయాణం
- జనసేనలో క్రియాశీలక రాజకీయ ప్రస్తానం
- జనసేనాని మాటే శాసనం.. పార్టీ సిద్ధాంతాలే ఊపిరి
- ఉమ్మడి ప్రకాశంలో జనసేన జెండా పట్టిన తొలి నాయకుడు
- అనతికాలంలోనే ప్రకాశంలో ప్రకాశించిన జనసేనాని జెండా
- జిల్లా అధ్యక్షుని హోదాలో విపక్షాలపై స్వరగర్జన
- కూటమి ధర్మానికి విధేయునిగా.. అందరికి ఆత్మీయునిగా
- నేడు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా షేక్ రియాజ్ ప్రమాణ స్వీకారం
- హాజరుకానున్న జనసేన పెద్దలు, కూటమి ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు
- ఒంగోలులో భారీ శుభాకాంక్ష ఫ్లెక్సీలు, ఏ1లో ప్రమాణ స్వీకారం
- ప్రకాశం జనసేనలో కొత్త జోష్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సోమవారం ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ఛైర్మన్‌గా పాలనగా పగ్గాలు చేపట్టనున్నారు. నగరంలో ఏ1 కన్వెన్షన్ హాలులో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈక్రమంలో జనసేన శ్రేణులు ఒంగోలులో రియాజ్‌కు శుభాకాంక్షలు ఫ్లెక్సీలు భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. రియాజ్ ప్రమాణ స్వీకారమహోత్సవానికి జనసేన మంత్రులు, పెద్దలు, టిడిపి, బిజేపి ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు హాజరుకానున్నారు. రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి జనసేనలోకి రాజకీయ రంగ ప్రవేశం చేసి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు అత్యంత ఆప్తులుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం జనసేనలో కీలక నేతగా ఎదిగి నేడు ఎంతో కీలకమైన పదవి ఒడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న షేక్ రియాజ్ జీవిత విశేషాలను కొన్ని పరిశీలిస్తే....

**కుటుంబ నేపథ్యం:** ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఒంగోలు వాస్తవ్యులు. ఒంగోలులోనే పుట్టి పెరిగారు. విద్యాభ్యాసం కూడా ఇక్కడే. చదువుకునే రోజుల్లో నాయకత్వ లక్షణాలు ఉండేవి. యుక్త వయసు రాగానే అవే రియాజ్‌ను రాజకీయాలు వైపు నడిపించాయి. ఈ క్రమంలోనే అప్పటిలో కాంగ్రెస్ పార్టీలో యువ నేతగా పని చేశారు.

మెగా అభిమానిగా: షేక్ రియాజ్ మెగా కుటుంబానికి వీర భక్తుడు. మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ అభిమాన సంఘాలకు కూడా ఒంగోలులో ప్రాతినిధ్యం వహించారు. ఈ క్రమంలోనే మెగా ఫ్యామిలీకి రియాజ్ దగ్గర అవుతూ వచ్చాడని చెప్పొచ్చు. తర్వాత చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన తర్వాత ఆయనతో కలిసి నడిచారు.

**రాజకీయ ప్రవేశం:** ఆగష్టు 26వ తేదీ 2008వ సంవత్సరంలో మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. అప్పటి వరకు మెగా అభిమానిగా ఉన్న రియాజ్ ప్రజారాజ్యం పార్టీలో తొలి సారి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అనతికాలంలో పార్టీలో కీలక నేతగా ఎదిగారు. చిరంజీవి, పవన్ కల్యాణ్‌కు అత్యంత దగ్గరైయ్యారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, కోర్డినేటర్‌గా పదవులు ఇచ్చి రియాజ్‌ను గౌరవించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారు.

**జనసేనలో రాజకీయ ప్రస్తానం:** ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనం తర్వాత షేక్ రియాజ్ పవన్ కల్యాణ్ వెంటే ఉన్నారు. ఈ క్రమంలోనే మార్చి 14, 2014లో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారు. అప్పటి నుండే పవన్ కల్యాణ్ వెంటే షేక్ రియాజ్ నడిచారు. దీంతో పవన్ కల్యాణ్‌కు ఆత్యంత ఆత్మీయుడైయ్యారు. 2014 ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన జనసేన 2019లో ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి ఎన్నికల బరిలోకి దిగారు. ఈ క్రమంలో ఒంగోలు అసెంబ్లీ టిక్కెట్‌ను షేక్ రియాజ్‌కు ఇచ్చారు. పోటీ చేసి ఒంగోలులో తొలి సారి జనసేనకి



బలం ఉందనే విషయాన్ని రాజకీయ పార్టీలకు తెలిసేటట్లు చేశారు.

**జిల్లాలో అన్నీ తానై:** 2019 ఎన్నికల అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా షేక్ రియాజ్ బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అన్నీ తానై జిల్లాలో ఆ బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జిల్లాలో జనసేన జెండా రెపరెపలాడే విధంగా జన సైన్యాన్ని సిద్దం చేస్తూ వచ్చారు. యువతను ప్రోత్సహిస్తూ జిల్లాలో జనసేన బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు.

**కూటమి ధర్మాన్ని పాటిస్తూ:** 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఏర్పడింది. ఈ క్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాటే శాసనంగా రియాజ్ ముందుకు సాగారు. కూటమిలో భాగంగా ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌తో జతకట్టి ఆయన విజయంలో జనసేన పక్షాన కీలక పాత్ర పోషించారు. ఒంగోలు నియోజకవర్గంలో జనసేన నాయకత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో దామచర్ల గెలుపునకు జనసేన జల్లికట్టుగా పని చేశారు. అత్యధిక మెజార్టీతో ఒంగోలు శాసన సభ్యులుగా దామచర్ల జనార్ధన్ గెలుపొంది రికార్డులను బద్దలు కొట్టారు.

**సర్వత్రా హర్షం:** అందరివానిగా పేరొందిన షేక్ రియాజ్‌కి ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ఛైర్మన్‌గా నియమించింది. ఎంతో కీలకమైన పదవి జనసేనకు కేటాయింపుపై పార్టీలో హర్షం వ్యక్తం అయ్యింది. రియాజ్‌కు రాష్ట్ర పదవి ఇచ్చినప్పటికీ కొన్ని కోర్టు చిక్కులు ఉన్న నేపథ్యంలో ఒడాను కేటాయించారు. దీంతో ఒడాకు సరైనోడు వచ్చాడని కూటమి నేతల్లో ఆనందం వెల్లివిరిసింది.

**నేడు ప్రమాణ స్వీకారం:** ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ఛైర్మన్‌గా షేక్ రియాజ్ నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. నగరంలోని ఏ1 కన్వేన్షన్ హాలు ఇందుకు వేదికైయ్యింది. జనసేన పెద్దలు, ప్రజాప్రతినిధులు, టిడిపి, బిజేపి మంత్రులు, శాసనభసభ్యులు, ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ఈ క్రమంలోనే ఒడా ఛైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఒంగోలు నగరంలో భారీ స్థాయిలో ఫ్లెక్సీలు వెలిశాయి. అభిమాన నాయకుడు ఒడా పగ్గాలు చేపట్టనుండటంతో ప్రకాశం జనసేనలో కొత్త జోష్ మొదలైయ్యింది.











సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఇద్దరూ ముఖ్యులే

ప్రకాశం టీడీపీ పగ్గాల కోసం ఇద్దరు ముఖ్య నేతలు
జిల్లా అధ్యక్ష పదవి కోసం రేసులో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల, మార్కాపురం ఎమ్మెల్యే కందుల
జిల్లాలో పార్టీ పటిష్టత దామచర్లతోనే సాధ్యం అంటున్న రాజకీయ విశ్లేషకులు
అన్ని సామాజిక వర్గాలను ప్రభావితం చేసేస్థాయిలో ఇద్దరు నేతలు





సూర్యప్రతినిధి, ఒంగోలు
తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా పగ్గాలు ఎవరికి అప్పజెప్పాలనే విషయంలో తీవ్ర చర్చ నడుస్తుంది. పార్టీ కోసం శ్రమించిన నాయకులు ఇద్దరూ పార్టీపగ్గాలు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. వారిలో ఎవరు వైపు పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటారనే దానిపై చర్చ ప్రారంభ మైంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జిల్లా అధ్యక్ష పీఠం కోసం ఆసక్తిగా ఉన్న నాయకులుగా పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సామాజిక సమీకరణలో భాగంగా అధిక మంది ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు జిల్లా కేంద్రంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు పార్టీ బాధ్యతలు అప్పజెప్పితే భవిష్యత్తులో పార్టీకి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే కావున పార్టీ వర్గాలకు అందు బాటులో ఉండటంతో పాటు ప్రభుత్వ కార్యక్రమా లను ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. దామచర్ల జనార్దన్ కు పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన అనుభవం, ప్రస్తుత ప్రభుత్వ పాలనను సమన్వయం చేసుకు నేందుకు అవగాహన ఉండటంతో పాటు ప్రజ లను మరింత బలోపే తంగా పార్టీ వైపు నడిపి ంచేందుకు అవకాశం ఉంటుందని భావిస్తు న్నారు. ఇదే సమయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆసక్తి చూపుతున్నట్లు పార్టీ శ్రేణులు అభిప్రాయపడు తున్నారు. పశ్చిమ ప్రకా శంలో తెలుగుదేశం పార్టీకి పట్టు సాధించా లంటే కందుల వంటి నాయకుడు పార్టీకి ఎంతో ముఖ్యమని, జిల్లాలో ఓబలమైన సామాజిక వర్గాన్ని, పార్టీ వైపు మరలించడంలో ప్రభావం ఉంటుందని పార్టీ వర్గీయులు భావిస్తున్నారు. సిఎం నారా చంద్ర బాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రకాశం పగ్గాలు ఎవరికి ఇస్తారో త్వరలో తేలనుంది.

## అణగారిన కులాల ఐక్యవేదిక నూతన అధ్యక్షునిగా బండ్ల



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రామ్ రాజీవ్ నగర్ ఖాదర్ బాషా అనాథ వృద్ధాశ్రమం ప్రాంగణంలో అణగారిన కులాల ఐక్యవేదిక మండల సమావేశం జరిగింది. కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ కులాల అందరు ఐక్యమత్యంతో అణగారిన జాతుల అభివృద్ధి కోసం,హక్కుల కోసం కృషి చేద్దామని తెలిపారు. ఈ సమావేశంలో నూతనగా చీమకుర్తి మండల అణగారిన కులాల ఐక్యవేదిక అధ్యక్షులుగా బండ్ల కొండలరావు, ప్రధానకార్యదర్శి కోనేటి చందు, ఉపాధ్యక్షులుగా షేక్ జంషీర్,కార్యదర్శి అత్యాల దావీదు,ట్రెజరుగా పాలపర్తి శ్రీకాంత్‌ను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల జడ్పీటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ ఖాదరభాష, తెల్లమేకల గాంధీ, మున్సి పాలిటీ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, బీసీ సంక్షేమ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు గౌడ,జేఏసీ సలహాదారులు చింతక్రింది అశోక్ కుమార్,విస్సర్ల కొండలు,బత్తుల మల్లికార్జున రావు,బక్క రాజు, చింతలపాలెం యలమంద బాబు,దగ్గు సిద్ధయ్య,కోటా కిషోర్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలు ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనాలు, హానికర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌లతో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడవద్దన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం అవుతుందని తెలిపారు. పుర ప్రజలు మట్టి విగ్రహాలను వాడి వాతావరణం కాలుష్యం కాకుండా చూడాలని కమీషనర్ కోరారు.

## వైసీపీ నేత సజ్జలను కలసిన ముత్యాల నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెసుపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డిని మండలంలోని అయ్యా లూరివారిపల్లె గ్రామానికి వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి (సర్పంచ్) మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం తాడేపల్లిలో జరిగిన వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శుల సమావేశంలో ముత్యాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో వైసిపి అభివృద్ధికి చేస్తున్న కృషి పార్టీ కార్యక్రమాల నిర్వాహణ రాజకీయ పరిస్థితులను చర్చించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వైసిపి శ్రేణులపై జరుగుతున్న దాడులు అడ్డగోలుగా అభివృద్ధి ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం గురించి గ్రామస్థాయిలో వైసిపి శ్రేణులను సమన్వయం చేసుకుని ప్రజలకు వివరించి రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో వైసీపీ మెజారిటీ స్థానాలు గెలిచేలా కృషిచేయాలని ముత్యాల నారాయణరెడ్డికి సజ్జల సూచించారు.

## జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని కలుజువ్వలపాడు గ్రామం లో గల జవహర్ నవోదయ ప్రకాశం 2 పాఠశాలలో 6 వతరగతి 2026-2027 విద్యాసంవత్సరానికి ఆన్లైన్ దరఖాస్తు ఆగస్టు 27 వరకు ఉందని 2026-2027 9వ, 11వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియ సెప్టెంబర్ 23 వరకు ఉందని సదరు అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కె బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

## ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వితరణ





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక బృందావన కళ్యాణ్ మండపంలో విద్యార్థిని విద్యార్థులకు 9 లక్షల రూపాయల విలువ కలిగిన ల్యాప్టాప్ ఆరు లక్షల రూపాయల స్కాలర్షిప్ పంపిణీ జరిగింది. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్య క్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొని స్కాలర్షిప్పు, ల్యాప్టాప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పేద కమ్మవారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కమ్మ కార్పొరేషన్ కార్యాలయంలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తానని కమ్మ సంఘం వారు మిగిలిన కులాలలో ఉన్న పేదవారికి కూడా సహాయం చేయాలని కోరారు. సంఘ అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించి పేద కమ్మవారికి సహాయం అందాల చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు, కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతా రామయ్య మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ కష్టపడి పని చేస్తూ సంఘ పురాభివృద్ధికి పాటు పడుతున్నారని సెప్టెంబర్ 14వ తేదీన జరగ నున్న సర్వసభ్య సమావేశంలో నూతన పర్మనెంట్ కమిటీని ఎన్నుకుంటారని తెలియజేశారు. గౌరవాధ్యక్షులు చెడిపోతు వెంకటేశ్వర్లు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, 13కె డోనర్స్ క్లబ్ చైర్మన్ పాడిబండ వెంకటేశ్వర్లు, పావులూరి పాపయ్య, అబ్బూరి నవీన్, కాట్రగడ్డ రఘు, అధికార ప్రతినిధి రావుల పద్మజ, మహిళా అధ్యక్షురాలు వడ్డేంపూడి సుజాత, సంఘ సభ్యులు గోగినేని శ్రీను, కిషోర్ కాశీరావు మండల సుబ్బారావు, ఎం.వెంకటేశ్వర్లు కే.చంద్ర శేఖర్, వీరబ్రహ్మం, నరసింహారావు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు లాయర్లు విద్యా సంస్థల ప్రతినిధులు కమ్మ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని కన్నుల పండుగ జరిపారు.



## సత్యంగాన్ని మించిన సాధన లేదు

కనిగిరి, మేజర్‌న్యూస్: సాయి సత్సంగాన్ని మించిన సాధన మరొకటిలేదని,సాయి తత్వాన్ని విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికను అలవరచుకోవాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక సాయిబాబా దేవస్థానంలో ఆదివారం శ్రీసద్గురు సాయి సేవాసమితి, శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం సంయుక్తంగా నిర్వహించిన సత్సంగ కార్యక్రమంలో సాయి టి.వి నిర్వాహకులు అనిల్ కుమార్, సాయి వాహినిలు సాయితత్వం - మాన వత్వం, సాయి మార్గంలో మహిళాశక్తి అనే అంశాల గురించి సత్సంగ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. సాయి టీవి అనిల్ కుమార్, సాయి వాహినిలను దేవస్థానం కమిటీ, మరియు సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్ర హ్మణ్యం ,శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశి రెడ్డి,కేటీఆర్ టెక్నో స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి,జాతీయ ఆర్య వైశ్య సత్రాల సముదాయం చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, సాయి బాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు,కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, కమిటీ ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వ రరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ హత్య



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ హత్యకు గురైన సంఘటన శనివారం రాత్రి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కందుకూరు మండలం పలుకూరు గ్రామానికి చెందిన చెరుకూరి సుబ్బాయమ్మ (57) అనే మహిళ గత కొన్ని సంవత్సరాలుగా సింగరాయకొండ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఒంటరిగా నివాసం ఉంటుంది. అనుమానాస్పదంగా శనివారం రాత్రి ఆ మహిళ హత్యకు గురైంది. ఆదివారం ఉదయం మహిళా నిద్రలేవకపోవడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సింగరాయ కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని మహిళ మృతి చెంది ఉండడానికి గుర్తించారు. మహిళను హతమార్చిన దుండగులు మహిళా ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు ఇంట్లోని బీరువాను పగలగొట్టి బీరువాలోని సొమ్మును అపరించుకుపోయినట్లు పోలీసులు గుర్తించారు. హత్యా సమాచారం తెలుసుకున్న ఒంగోలు డి.ఎస్.పి ఆర్.శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎస్సై బి.మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బండారు దేవదాస్ మృతి బాధాకరం

– మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం వి.ఆర్.నగర్ చెందిన బండారు దేవదాస్ మృతి బాధాకరమని కనిగిరి మాజీఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరిబాబూరావు అన్నారు.శనివారం సంధ్యాల వద్ద కారుఢీకొని దేవదాస్ మృతి చెందిన విషయం తెలిసిన కదిరి వెంటనే కుటుంబసభ్యులకు ఫోన్ చేసి పరామర్శించి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లా డుతూ బండారుదేవదాస్ గత 20ఏళ్ళ నుండి తన వెన్నంటి ఉంటూ ఎన్నికల్లో గెలుపుకు కృషి చేసేవారని ఎక్కడ కనిపించినా ఆప్యాయంగా పలకరించే బండారు దేవదాస్ మృతి బాధకలిగించినట్లు మంచి అభిమాని మృతి చెందడం బాధాకరమని కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని కదిరిబాబురావు అన్నారు.



## శ్రీ లక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషా అలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరించారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభయమానంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ వివిధ రకాల పాలతో ప్రతి ఆదివారం అమ్మవారిని అలంకరింప చేస్తుంటాడు. గతంలో హరీష్



అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు 75 వేల రూపాయల వ్యయంతో మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు.



## అన్నప్రాసనలో విన్నకోట

బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణప వరం జనసైనికుడు అంకిరెడ్డి అనుష్ కుమార్ సాయిశ్రీ ల పుత్రిక అధ్య శివన్షి అన్నప్రాసన కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో తూర్పు సత్రం చైర్మన్, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, నరాలశెట్టి ప్రకాష్, పెద్ది హరిబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్, దండుప్రోలు కిషోర్, సురినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## 1178 మందికి ఉచిత వైద్య పరీక్షలు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేకువ జాము నుండే వచ్చిన 1178 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.

# కోటి 40 లక్షల రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు







భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల గ్రామమైన సూరేపల్లి లోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ పరిధిలోని రైతులకు ఆదివారం రుణాలను అందించారు. సూరేపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులకు 2025-2026 సంవత్సరానికి గాను 17 మంది రైతులకు సిసి, మరియు వ్యవసాయ రుణాల క్రింద మొత్తం రూ 1,40,00,000 ల చెక్కులను పోలిట్ బ్యూరో సభ్యులు- మాజీ మంత్రివర్యులు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన త్రిమన్ కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి రైతుల అవసరాలకు అనుగుణంగా ఇరువుల కొరత రాకుండా అవసరానీ కి అనుగుణంగా ఎరువులను రైతులు పొందాలని ఆయన తెలిపారు.అవసరానికి మించి కృత్రిమ కొరతను సృష్టించకుండా సహకరిం చాలని ఆనంద బాబు ఈ సందర్భంగా రైతులకు సూచిం చారు. ప్రక్క రాష్ట్రం తెలంగాణలో ఎరువుల కొరత తీవ్రం గా ఉన్నదని ఆ కొరత రాకుండా,కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో సూరేపల్లి,భట్టిప్రోలు పిఏసిఎస్ అధ్యక్షులు గోవర్ధనగిరి సుధాకర్,పరుచూరి రమేష్ లు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, నాయకులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు,పరుచూరి భాస్కరరావు, జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి,జి నవీన్,జి రవిచంద్ర, సంఘ డైరెక్టర్లు తాతా పోతురాజు,వేజెండ్ల సోమశేఖర్,సూరే పల్లి సంఘ సీఈవో బుర్ర శ్రీనివాసరావు,భట్టిప్రోలు మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## నాగార్పమ్మతల్లి వార్షిక ఉత్సవ ప్రత్యేక పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో వెలసిన ఎలికా, దుగ్గని కుటుం బీకుల ఇలవేల్పు మహిమాన్వితమైన శ్రీనాగార్పమ్మతల్లి దేవస్థానంలో అమ్మవారి వార్షిక ఉత్సవాల వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించి ప్రత్యేకపూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగార్పమ్మతల్లి దేవస్థానం విద్యుత్ దీపాలు మామిడి, వేప తోరణాలు రంగులతో అలంకరణ చేసి నాగార్పమ్మ పుట్టవద్ద ప్రత్యేక పందిర్లు వేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఆదివారం ఉదయం నాగార్పమ్మతల్లి ఇతర దేవతామూర్తులకు పూజారులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూల మాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నాగార్పమ్మ అమ్మవారి ఉత్సవాల



సందర్భంగా దేవస్థానం పరిసరాలు భక్తజనసందడి నెలకొన్నది. సోమవారం ఉదయం నాగార్పమ్మ పుట్టవద్దకు వెళ్లి పొంగళ్ళు పెట్టుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ శైలజకు ఉత్తమ సేవా అవార్డు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద అసోసియేషన్ అఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా కోశాధి కారిగా పలు సామాజిక విలువైన సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న చీరాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌గా కొత్త బాధ్యతలు నిర్వహిస్తున్న దేవాంగ పురి నివాసి నాసిక శైలజామ్మకు ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త పురస్కారం దక్కింది. ఈమె విద్య, అక్షరాస్యత, వృత్తి శిక్షణ, యువజన వ్యవహా రాలు, కోవిడ్ సమయంలో చీరాల గ్రామీణ ప్రాంతాల్లో చుట్టుప్రక్కల ఉన్న పేద ప్రజలకు కిరాణా సామాగ్రి, మందులు మొదలైన నిత్యవ



సరవ వస్తువుల సహాయం, వివిధ రంగాలలో న్యాయమైన వాణిజ్య పద్ధతులను, వ్యవసాయ ఉత్పత్తుల ప్రభావంతమైన మార్కెట్‌ను నిర్ధారించుట మొదలగు సేవలు నిర్వహించిం చారు. అందించిన సేవలకు గాను తమిళనాడు రాష్ట్రానికి చెందిన మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్-2025 సమావేశంలో నాసిక శైలజాకి ఈ పుర స్కారం దక్కింది. తమిళనాడు మాల అసోసి యేషన్ అధ్యక్షుడు డాక్టర్ కే నిత్యనందం, తమిళనాడు ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అరుమూగం, సీనియర్ లైబ్రరియన్ డాక్టర్ ఎన్.మంజుల, సెక్రటరీ పి. జనార్ధన్ చేతుల మీదుగా శైలజా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. చీరాల శాసనసభ్యులు మద్దూ లూరి మాలకొండయ్య, చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ రావు, చీరాల టీడీపీ నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పృథ్వి లలిత మోహన్, చీరాల అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ అరవ పల్లి కుమార్, దేవాంగపురి పంచాయతీ సెక్రట రీ మండలపు శ్రీనివాస రావు, వివేకానంద ఫ్రెండ్స్ ట్రస్ట్ అధ్యక్షులు బట్ట రవి వర్మ, సెక్రటరీ డాక్టర్ నాసిక శివాజీ అభినందనలు తెలిపారు.

## మానవతా వాద లీడర్ షిప్‌కు నిదర్శనం బాలకృష్ణ

దర్శి, మేజర్‌న్యూస్: సేవకు మారుపేరు, మానవతావాద లీడర్ షిప్‌కు నిదర్శనం మటసింహ నందమూరి బాలకృష్ణ అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ పేరు నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. 50 సంవత్సరాలు హీరోగా గుర్తింపు పొందిన బాలకృష్ణ అపూర్వమైన సినిమా జైత్రయాత్రకి అత్యంత గౌరవప్రదమైన ఘనతగా నిలుస్తుందన్నారు. తన కెరీర్ అంతటా, బాలకృష్ణ తన తండ్రి, లెజెండరీ నందమూరి తారక రామారావు శాశ్వత వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా, టాలీవుడ్‌లో తన ఆల్ రౌండర్ ప్రతిభతో, శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్, తన కళపట్ల అవిరామమైన నిబద్ధతతో తనదైన గుర్తింపును సాధించుకున్నారని తెలిపారు. ఆయన ప్రయాణం ఉత్సాహం, క్రమశిక్షణ, శాశ్వత కళాత్మకతకు సాక్ష్యం, ఇది అన్నితరాల సినిమా ప్రేమికులను వారికి అభిమాన పాత్రులను చేసిందన్నారు. గత 15 సంవత్సరాలుగా, బసవతారకం



ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్‌గా, ఆయన పబ్లిక్ సర్వీస్‌ను ఒక ఉదాత్త మిషన్‌గా నిరూపించారని అన్నారు. జీవితాలను మార్చడం, ఆశను అందించడం, అత్యంత అవసరమైన వారికి కరుణామయ ఆరోగ్య సేవలు చేరువ చేయడం, కళాత్మక ప్రతిభ, మానవతావాద లీడర్‌షిప్ ఈ అరుదైన కలయిక, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గర్వంగా నిలబడే స్థిరత్వం, అంకితభావం, సామాజిక ఉద్ధరణ గొప్పతనాన్ని నిరూపిస్తుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు.





## సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీ చేపట్టిన ఎస్పీ

సూర్యా ప్రతినిధి బాపట్ల: సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనదిగా ఉండటంతో పాటు, మానసిక ఒత్తిడిని నియంత్రించడంలో, శారీరక దృఢత్వాన్ని, వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, కాలుష్య నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ ను జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం, చీలు రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, పాత బస్టాండ్, గడియార స్థంభం సెంటర్, అంబేద్కర్ విగ్రహం వరకు సాగి, మళ్లీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది యోగాసనాలు చేసి ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఘనంగా ప్రారంభించామన్నారు. ప్రకృతితో స్నేహపూర్వకంగా ఉండే జీవనశైలి (ఎకో ఫ్రెండ్లీ) పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఏఆర్ డిఎస్పి పి.విజయ సారథి, బాపట్ల డిఎస్పి జి.రామాంజ నేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల టౌన్ సిఐ రాం బాబు, రూరల్ సిఐ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో
ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ఛైర్మన్‌గా
నేడు ప్రమాణస్వీకారం చేయుచున్న మా అన్న
ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు
శ్రీ షేక్ రియాజ్ గారికి
మా హృదయపూర్వక శుభాభినందనలు
ఎస్.కె.యం.డి యూనిస్
దండే అనిల్
కోట మనోహర్
ఆరిగ శివ
జొన్న వెంకట్
దండే సతీష్
బొందిల మధు
అలజంగి మహేష్
ఉండగాల మోహన్
శ్రీహరి
ఈదుపల్లి మణి
ఇర్ఫాన్
అవినాష్
ఎస్. నరసింహారావు
గోవిందు వెంకటేష్
ఖాసీం

# ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేది ఎప్పుడు?



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లాలో మేజర్ పంచాయతీలలో ఒకటి గా పేరు గాంచిన మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపం చాయతీ ట్రాఫిక్ సమస్యతో విలవిలలాడుతోంది. ట్రాఫిక్ ను కంట్రోల్ చేసే నాధుడే కరువయ్యాడని పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మెయిన్ రోడ్ లో మెట్లు రోడ్డు మీద వరకు నిర్మాణం చేసి ఉన్నాయి.కొనుగోలు చేసే వారు వచ్చే వాహనాలు రోడ్డుపైన నిలుపుదల చేయటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.అసలే ఇరుకు రోడ్లుఆపైనఎక్కడ పడితే అక్కడవాహనాలు నిలపడందీనికి తోడురహదారి వెంట సంచరిస్తున్న గోవులు..ప్రతీ నిత్యం ఇబ్బందులు.పడుతున్న ప్రజలు. దీనిపై అధికారులు శ్రద్ధ వహించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొనలని ప్రజలు కోరుతున్నారు. మెయిన్ రోడ్డుపై ఒక వాహనం నిలుపుదల చేస్తే రెండవ వాహనం వెళ్లేందుకు కూడా పరిస్థితి అనుకూలించకపోవడంతో అనేక మార్లు ట్రాఫిక్ స్తంభించి పోతూ ఉంటుంది. సంబంధిత అధికారులు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొనాలని వేడుకుంటున్నారు.



## రహదారులకు మరమ్మతు చేయాలని విజ్ఞప్తి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి కోసం నూతనంగా రహదారులను నిర్మాణం చేసి మండలంలోని ప్రతి గ్రామం నుండి మరొక మండలానికి ఆ మండలంలోని గ్రామాల్లోని ప్రజానీకా నికి అవసరమైన రవాణా సౌకర్యం ఆ లక్షల రూపాయలు వ్యయము చేసి రాకపో కలకు ఎంతో మేలు చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఈ క్రమంలో మండలంలోని కొన్ని గ్రామాల్లో నీ రహదారులు గత ఐదేళ్లుగామరమ్మతులు చేయకపోవడంతో ప్రస్తుతం ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ఉన్న రహదారి కూడా గుంతల మయమై వర్షం వస్తే మారిపోవడంతో ఈ రహదారిలో సైకిల్ పై వెళ్లేవారు నడిచి వెళ్లేవారు జారి పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ క్రమంలోనే గణపవరం ఎండూరు వారి పాలెం మేడపి అన్న సముద్రం తదితరు గ్రామాల్లోని రహదారులన్నీ ఈ వర్షానికి చిత్రమైపోయాయి. ప్రజా సౌకర్యం కోరే ఈ ప్రభుత్వం ఈ గ్రామా ల్లోని రహదారులను వెంటనే నిధులు మంజూరు చేసి రహదారులు మరమ్మ తు చేయాలని మండల ప్రజలు ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి జిల్లా అధికారులకు మండల అధికారులకు ఈ ప్రాంత నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## భారీగా పట్టుబడిన గంజాయి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రైల్వేస్టేషన్‌లో భారీగా పట్టుబడిన గంజాయి పట్టుబడింది. బిలాస్పూర్ -తిరుపతి ఎక్స్ ప్రెస్‌లో ఈగల్ టీం జాయింట్ సోదాలు చేస్తుండగా రైలులో ప్రయాణికుల వద్ద కొన్ని బ్యాగులు అనుమానంగా కన్పించాయి. దీంతో బ్యాగులను పరిశీలించగా 9 గంజా యి మూటలు దొరికాయి. స్వాధీనం చేసుకున్న గంజాయిని చీరాల జిఆర్‌పి పోలీస్ స్టేషన్ తరలించారు. పట్టుబడిన గంజాయి 8కేజీల 100 గ్రాములు ఉందని రైల్వే పోలీసు తెలిపారు. తనిఖీల్లో బాపట్ల ఆర్‌ఎఫ్ ఎస్ఐ మనోజ్ కుమార్ రెడ్డి, బాపట్ల పట్టణ ఏఎస్సై నరసింహ మూర్తి, పోతురాజు, చంద్రమౌళి, తిరుపతమ్మ, చీరాల జిఆర్పి ఎస్సై కొండయ్య, ఏఎస్సై కె.శ్రీనివాస్ రావు, కానిస్టేబుల్ నాగార్జున, చీరాల ఆర్పీయఫ్ శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల జిఆర్పి కానిస్టేబుల్ దేవమ్మ, స్వప్న, జిబి రమణ, డాగ్ స్క్వాడ్ టీం, ఈగల్ టీం దుర్గాప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు



రేపల్లె, మేజర్‌న్యూస్: యూరియాను రైతులు అపోహతో ఒక పంట పైన వేసే మూడు డోస్ లకు సరిపడ ముందే తీసుకెళ్లారు అలా చేయడం వలన ఇబ్బంది అవుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మీ తెలిపారు. ఆదివారం రేపల్లె పట్టణం ఇసుకపల్లి పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాలపై జిల్లా కలెక్టర్ బాపట్ల వారి ఆదేశాల మేరకు యూరియా ఎన్ఫోర్స్మెంట్ టీం వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ వారు సం యు క్తంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.డి. ఏ లక్ష్మీ మాట్లాడుతు రబీ సీజన్ కు కూడా కలిపి తీసుకెళ్తున్నారు అని దృష్టికి వచ్చింది కావున రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు యూరియా ఏ నెలలో వేయాల్సిన మోతాదు ఆ నెలలోనే తీసుకోవాలని ఎక్కడ కూడా కొరతలే దని సమయానికి అందుబాటులో తీసుకొ స్తామని వ్యవసాయ శాఖ ద్వారా తెలియపరి చారు. ఎవరైతే యూరియాని అధిక ధరకు విక్ర యిస్తారో వారి మీద చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి ఎ మహేష్ బాబు, రెవెన్యూ, ఆర్ఐ రాంబాబు పోలీస్ కానిస్టేబుల్ బుజ్జి బా బు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపా లెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ నిర్వహించగా పూజా కార్యక్ర మంలో దేవస్థానం కార్యని ర్వాహణాధికారి శ్రీగి రిరాజు నరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆది నారాయణ, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమా తను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి భక్తులతో కలిపి మేళతాళాలు ప్రదక్షిణలు చేసి మహానై వేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నర సింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, చా వా సుబ్బయ్య, జిలకర నారాయణమూర్తి, పోకల మాల్యాద్రి, సంగిశెట్టి పీరయ్యనాయుడు, ఎ.లక్ష్మ య్య, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## సంతబజారును తలపిస్తున్న భట్టిప్రోలు మెయిన్ రోడ్డు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలుకు నిత్యం వ్యాపారాలు,లావాదేవీల కొరకు వచ్చి పోయే ప్రజలతో బుద్ధిగా ఉండే ప్రతి రోడ్డు మెయిన్ రోడ్డు ఆవుల సంచారంతో సంత బజారుగా తయారైందని గ్రామస్తులు వా బోతున్నారు.భట్టిప్రోలు మెయిన్ రోడ్ లో నిత్యం జరుగుతున్న తంతు ఇదే! గోవులకు ఎక్కడ నష్టం వాటిల్లుతోందోనని గోవులు ముందుగానే తల విసురుతూ బాటసారులపై దాడి చేస్తున్నాయి.పాత చారుల బాధ ఎలా ఉంటే రైతుల గోడు వర్ణనాతీతం,గోవుల గుంపులు గుంపులుగా వెళ్లి పంట పొలాలను సర్వనాశనం చేస్తున్న అనేకమార్లు పోలీస్ అధికారులు తెలియపరిచిన పరిచయం లేకపోయినా వారు వాపోతున్నారు.గత జనవరి నెలలో వరికుప్పలను ధ్వంసం చేసిన దాఖలాలు చాలా ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసు అధికారులు, గోయజమానులు గోవులను కట్టడి చేసి,రైతులను, పాదచారులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధలోని చీరాలలోని పలు ఎరువుల దుకాణాలలో రెవిన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు పలు షాపుల్లోనే రికార్డులు, లైసెన్సులను పరిశీలించారు. ప్రతి దుకాణదారుడు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆర్డీవో సూచనలు చేశారు. రైతులకు అవసరమైనంత వరకే ఎరువులను విక్రయించాలని, అదేవిధంగా ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులు అందజేయాలని సూచించారు. చీరాల తాసిల్దార్ గోపికృష్ణ, మండల వ్యవసాయ అధికారి నిర్మలాదేవి, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బాలయ్య అభినందనలు తెలిపిన ఫైబర్ బోట్స్ అధ్యక్షుడు నాయుడు గోపి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 50 ఏళ్లుగా 110 చిత్రాలలో విభిన్నమైన నటనతో అలరిస్తూ తెలుగు సినీ రం గంలో తిరుగులేని హీరోగా రాణిస్తూ మ్యాన్ ఆఫ్ ది మాసెస్ పద్మభూషణ్ మన నందమూరి బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే గోల్డ్ ఎడిషన్ లో బాలయ్య పేరును చేర్చటం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు ఫైబర్ బోట్లు అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల పాటు సినీ కళామ్మతల్లికి బాలయ్య చేసిన సేవకు గుర్తింపు-తండ్రి ఎన్టీఆర్ అడుగు జాడల్లో బాలయ్య నడుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాలయ్యకు అభినందనలు తెలిపారు.

## నేడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణస్వీకారం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డు నందు మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం, సహకార సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఈనెల 25వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటలకు మార్కాపురం పట్టణంలోని అగ్రిక ల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయ ణరెడ్డి ఆశీస్సులతో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మాలపాటి వెంకట్ రెడ్డి, పాల కవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం జరుగును. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు,ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు పాల్గొంటారు. మార్కాపురం నియోజక వర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, రైతులు, క్లస్టర్ ఇన్చా ర్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ, వార్డ్ కమిటీల సభ్యులు, మహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమం నకు వేలాదిమంది తరలి వచ్చి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు కందుల ఓబుల్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమయోధులు, మాజీ మంత్రి స్వర్గీయ కందుల ఓబుల రెడ్డి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం సోమవారం సాయ ంత్రం 5గం.లకు 'ఎస్‌వికెపి కాలేజీ' ఎదురుగా మార్కా పురం పట్టణము నందు జరుగును. సమయాభావం వలన మిమ్ములను ప్రత్యక్షంగా కలిసి ఆహ్వానిం చలేకు న్నాను. మీరందరూ ఇది ప్రత్యేక - వ్యక్తిగత ఆహ్వాన ముగా భావించి తప్పక హాజరుకావాలని కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ కందుల గౌతమి నాగిరెడ్డి ప్రకటనలో తెలిపారు.

## నేడు సొసైటీ చైర్మన్‌గా సమర ప్రమాణ స్వీకారం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండ లంలోని మన్నేపల్లి గ్రామంలో నేడు ఉద యం 10 గంటలకి మన్నేపల్లి సొసైటీ అధ్య క్షులుగా గొందిరమ ణారెడ్డి సమర ప్రమాణ స్వీకారం జరుగుతున్న సందర్భంగా మం డలం లోని టిడిపి, జనసేన, బిజెపి నాయ కులు, కార్య కర్తలు అందరూ పాల్గొని విజ యవంతం చేయవలసి ఒదిగా మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.



## కొత్త కాలువ వద్ద చేపల మార్కెట్ వల్ల ట్రాఫిక్ సమస్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయితీ పరిధిలోని కొత్త కాలువ కరకట్టపై కరోనా సమయంలో ఏర్పడ్డ చేపల మార్కెట్ కాలక్రమేణ కరకట్టను చదును చేసి తాత్కాలిక షెడ్డుల ఏర్పాటు చేయడం జరిగింది. ఐతే ఇటీవల పంచాయితీ రుసుము వసూలు చేసే వ్యక్తి మార్కెట్ ముందు భాగంలో ఆర్ అండ్ బి రోడ్డుకు దగ్గరగా అరుగును ఏర్పాటు చేయటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ప్రతి ఆదివారం భారీగా తరలివచ్చే కొనుగోలు దారులతో మార్కెట్ ముందు ప్రాంతంలో ఉన్న ఒంగోలు వైపుకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కిరువైపులా పలు వాహనాలు నిలవడంతో పాటు, పార్కింగ్‌కు స్థలం లేక కొందరు కొంత కాలువ బ్రిడ్జిపై ఇరువైపులా ద్విచక్ర వాహనాలు నిలపడం జరుగుతుందని, మార్కెట్ ఎదురుగా వాహనాలు పార్కింగ్ చేసేం దుకు సదుపాయం ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పంచా యతీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. గతంలో పోలీస్ శాఖ సిబ్బంది కంట్రోల్ చేసే వారు ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేక ట్రాఫిక్ సమస్య పెరిగి కదు ఇబ్బందులు కలుగుతు న్నాయని ప్రజలు వాపోతున్నారు.

## పోలీస్ స్టేషన్‌ను దర్శి డీఎస్పీ ఆకస్మిక తనిఖీ




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు పోలీస్ స్టేషన్‌ను ఆదివారం రాత్రి దర్శి డీఎస్పీ బి.లక్ష్మి నారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వినాయక చవితి పండుగ, నిమర్జనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. అందుకు వినాయక స్వామి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్న వారు కమిటీగా ఏర్పడి అక్కడ విద్యుత్ తో పాటు ఇతర సౌకర్యాలను జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఉత్సవాలు ఏర్పాటుకు పోలీస్ శాఖ నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. అనుమతులు, వెబ్ సైట్లో నమోదుకు స్టేషన్నో పూర్తిగా ఉచితమని చెప్పారు. పోలీస్ శాఖను దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత ఎస్సై తనిఖీ చేసి అనుమతులు ఇస్తారని తెలిపారు. పూర్తి సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్ మల్లిఖార్జున రావు, ఏఎస్సై మోహన రావు, భాస్కర్ రావు, సిబ్బంది ఉన్నారు

## సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

### పోలీస్ సిబ్బంది, ప్రజలు సైక్లింగ్‌ను అలవాటుగా మార్చుకోవాలి

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా 'సండే ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని సైకిల్ తొక్కుతూ ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ, ఒక ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఒక కీలక అడుగు అభివర్ణించారు. మనిషి




ఆరోగ్యం కేవలం వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే కాదని, సమాజాన్ని, దేశాన్ని బలోపేతం చేసే శక్తిగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో ఆరోగ్యపు అభిప్రాయాన్ని నాటాలని, ప్రతి మనిషి తన జీవితంలో కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, నడక, జాగింగ్, సైక్లింగ్ సాధన ప్రతి రోజు ఆచరిస్తే ఆరోగ్యం కోసం మనం చేసే ఈ చిన్న చర్యలు, భవిష్యత్‌లో పెద్ద మార్పులకు నాంది అవుతాయి. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాస రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఆర్ ఎస్సైలు ప్రసాద్, సురేష్, తిరుపతి స్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్లూరు మండలంలోని పలు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో సోమవారం రివ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తాళ్లూరు విద్యుత్ ఎఈ రామక్రిష్ణా తెలిపారు. దొడ్డవరం, ఇలపావులూరు మధ్య విద్యుత్ లైన్స్ ఏర్పాటు కారణంగా గుళ్ళపల్లి నుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చెప్పారు. తాళ్లూరు, శివ రామపురం, మాధవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శివరామపురం, కొర్రపాటివారిపాలెం, తాళ్లూరు, విఠలాపురం, రజానగరం, మాధవరం, కొత్త పాలెం రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎఈ ఒక ప్రకటనలో కోరారు.

## అంగరంగ వైభవంగా కందుల విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### భారీ జన్మదిన కేకులు కట్ చేసిన టిడిపి నాయకులు

### టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు





పొదిలి, మేజర్‌న్యూస్: యువ నాయకులు, డైనమిక్ లీడర్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో టిడిపి శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక విశ్వనాథపురం సెంటర్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ఆధ్వర్యంలో కందుల విగ్నేష్ రెడ్డి భారీ జన్మదిన కేకును కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే స్థానిక ఆర్టీసీ డిపో వద్ద టిడిపి యువ నాయకులు షేక్ కాలేషా ఆధ్వర్యంలో కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపో గేటు వద్ద విగ్నేష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ 20 అడుగుల భారీ కటౌట్ ను ఏర్పాటు చేసి కందుల విగ్నేష్‌రెడ్డి పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం విగ్నేష్ రెడ్డి భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో కందుల విగ్నేష్ రెడ్డి భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం నగర పంచాయతీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో టిడిపి పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్ ఆధ్వర్యంలో యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేష్ రెడ్డి భారీ జన్మదిన కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, బుజ్జిగా, ముల్లా రబ్బానీ, టెంట్ హౌస్ రాము జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నరసింహారావు, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఎస్సీ సెల్ నాయకులు ఠాగూర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, సోమిశెట్టి శ్రీదేవి, డి. వెంకటరావు, మైనార్టీ నాయకులు షేక్ యాసిన్, అల్లా బాక్సు, ముల్లా ఖాయుమ్, కల్లూరి సోమయ్య టిడిపి నాయకులు, కాటూరు పాలెం 19 వార్డు అధ్యక్షులు మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర మహాసభలు







ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఎస్‌జివిఎస్ కళ్యాణ మండపం ఆవరణంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ నల్లూరి అంజయ్య ప్రాంగణంలో కామ్రేడ్ పూల సుబ్బయ్య సభ వేదికపై ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అధ్యక్షవర్గంగా జెవివి సత్యనారాయణమూర్తి, దుర్గ భవాని, కృష్ణ చైతన్య, జాఫర్, ఎం ఎల్ నారాయణ, సత్యనారాయణ, నాజర్‌లు వ్యవహరించారు. మృతవీరుల స్థూపాన్ని మాజీ ఎమ్మెల్సీ పిజె చంద్రశేఖర్ ఆవిష్కరించి, మృత వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృత వీరులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణతో పాటుగా రాష్ట్ర, జాతీయ, జిల్లా సముతుల నాయకులతో పాటు మహాసభ ప్రతినిధులు మృత వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన మృత వీరులారా లాల్ సలాం పాట మృత వీరుల త్యాగాలను గుర్తు చేశాయి. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ను సిపిఐ జాతీయ సమితి నాయకులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రారంభించారు. అనంతరం సభాస్థలిలో సంతాప తీర్మానాన్ని పి.జగదీష్ ప్రవేశపెట్టగా మహాసభల లోని ప్రతి ఒక్కరు లేచి నిలబడి అమరవీరులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుని పలుకులుగా నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నిర్వహించేందుకు అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



రాష్ట్రవ్యాప్తంగా కాకలు తీరిన పార్టీ నాయకులు చైతన్యంతో ఉత్సాహంతో ఉరకలేసే యువతరం కార్యకర్తలు ఒంగోలు నగరానికి రావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. మూడు వెనుకబడిన ప్రాంతాలను తీసుకొని అభివృద్ధి లక్ష్యంగా 1970లో స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా ఏర్పడిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మార్కాపురం పలకలు, చీమకుర్తి గ్రానైట్, ఒంగోలు గిత్త జిల్లా ప్రత్యేకతలు అన్ని పేర్కొన్నారు. అయితే అనుకున్న స్థాయిలో జిల్లా అభివృద్ధి జరగలేదని, ఇప్పటికీ ఉపాధి కోసం జిల్లా ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోవటం పరిపాటిగా మారిందన్నారు. జిల్లాలో ప్రధాన సమస్య సాగు తాగు నీరు అన్నారు. దీనిని అధిగమించటానికి కామ్రేడ్ పూల సుబ్బయ్య పోరాట ఫలితంగా వెలుగొండ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారన్నారు. పూల సుబ్బయ్య గారి పోరాట పటిమను గుర్తుచేస్తూ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు కామ్రేడ్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుగా నామకరణం చేశారన్నారు. 29 సంవత్సరాలుగా ప్రాజెక్టు పనులు నత్త నడక సాగుతున్నాయన్నారు. ప్రకాశం జిల్లా పోరాటాల గడ్డ అన్నారు. ఒంగోలు ప్రాంతంలో అమరవీధులు మాదాల నారాయణస్వామి, నల్లూరి అంజయ్య, సివి రాఘవయ్య ప్రసిద్ధులు అన్నారు. పార్టీ నిషేధిత సమయంలో కామ్రేడ్ నారాయణస్వామి ఆచూకీ చెప్పాలంటూ ఆయన సోదరులు మాదాల కోటయ్య, మరొక కామ్రేడ్ మాదాల నరసయ్యలను పోలీసులు తుపాకీలతో కాల్చి చంపారన్నారు. మద్దిపాడు మండలం మాదేళ్ల గుంట పాలెంకు చెందిన ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ పార్టీ నిషేధిత కాలంలో మూడు సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితం గడిపారు అన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కోశాధికారి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కళారూపాలు, బుర్రకథ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు అక్కినేని వనజ, ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు మాదాల రవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

### అమరవీరుల స్తూపం ఆవిష్కరణ, అలరించిన కళా రూపాలు

### మహాసభలను ప్రారంభించిన సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు కామ్రేడ్ వహీదా పర్వీన్



## ఘనంగా ఎమ్మెల్యే కందుల తనయుడి జన్మదిన వేడుకలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కొనకనమిట్ల, బసవాపురం ,గొట్లగట్టు గ్రామాలలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విజ్ఞేశ్వర రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో టిడిపి నాయకులు పునుగోటి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే తనయుడు విజ్ఞేశ్వర రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ యువకులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు, కేకును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కాల శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గోవింద రెడ్డి,నాయకులు పునుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, ముక్కాల నరసింహారెడ్డి,వి తిరుపతిరెడ్డి, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. బసావపురంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు అంకాల రోశయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతానికి కృషి చేయాలి

**పార్టీ నిర్ధేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - విశాఖ పార్లమెంట్ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు**





కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయి నుండి వైసిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చెయ్యాలని విశాఖపట్నం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు పిలుపునిచ్చారు. శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు నివాసంలో ఆదివారం మధ్యాహ్నం శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలో గల ఐదు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ ఎం౦ టీసీ సర్పంచులతో కలిపి వైసిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ పార్టీ నాయకత్వం ఆదేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత జిల్లా స్థాయి నుండి మండల స్థాయి గ్రామస్థాయి వరకు ప్రతిఒక్క నాయకత్వానికి ఉందన్నారు. బూత్ లెవెల్ నాయకత్వాన్ని నియామకాలు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన బాగుందో కూటమి ప్రభుత్వం ద్వారా ఎంత మోసపోయారో అందరికీ అర్థమైందని వైసీపీ ప్రభుత్వం గతంలో చేసిన మేలును ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. వైసిపి పార్టీ పోరాటంతోనే కొద్దోగొప్పో పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రామాల్లో ప్రజలకు వివరించి చైతన్య వంతం చేయాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల నుండి సార్వత్రిక ఎన్నికల వరకు వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు చేరువ అవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శోభ స్వాతిరాణి, డిసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు రామనాయుడు, నియోజకవర్గంలో అన్ని మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# విద్యార్థులు లక్ష్యాల సాధనకు కృషి చేయండి

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్ఎస్ఎన్ జూనియర్ కాలేజ్ ఈఫోరియా ఫెస్ట్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కృషి చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. స్థానిక మంగమూరు రోడ్ లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జూనియర్ కళాశాల ఈ పోరియా ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల డైరెక్టర్ వై సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ దామచర్ల కుటుంబంతో ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డికి విడదీయ రాన్ని అనుబంధం ఉందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగాఉండాలని తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకోవాలన్నారు. బాగా చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేం దుకు ప్రభుత్వం నగదు బహుమతులను అందజేస్తు ఒదన్నారు. డిజె ట్రస్ట్ ద్వారా 100 మంది పేద విద్యార్థులను చదివిస్తున్నామన్నారు. విద్యాసంస్థల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల హామీ ఇచ్చారు. ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత వై రామకృష్ణారెడ్డిమాట్లాడుతూ ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో జిల్లా తో పాటు రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధించామన్నారు.భవిష్యత్తులో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకుస్కాలర్షిప్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివానంద రెడ్డి, జనార్ధన్ రెడ్డి, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బందారు మదన్, డివిజన్ అధ్యక్షులు పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపక అధ్యాపక,సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని గిద్దలూరు యుటిఎఫ్ కార్యాలయం నందు గిద్దలూరు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం బి.నరసింహులు అధ్యక్షతన జరిగింది. సమా వేశంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయా లని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని అన్నారు. కూటమి ప్రభు త్వం ఎన్నికల కంటే ముందు భవన, ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి పథకాల అమలు చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి భవన, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి పథకాలు నిలుపుదల చేస్తూ జీవో నెంబర్ 12, 14ను తీసుకువచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 12, 14 రద్దుచేసి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి అయినా ఇప్పటికీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పనులు ప్రారంభం కాలేదని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి పథకాలు అమలు కాక పోవడంతో అర్హత ఉన్న భవన నిర్మాణ కార్మి కులకు సంక్షేమ పథకాలు పొందలేక పోతు న్నారని అన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నారాయణ, పెయింటర్ సంఘం నాయకులు జే.ఆబెల్, బాబురావు, జి.వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు డి.థామస్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేకుండా విత్తనాలు అమ్మకాలు

**అనుమతి లేకుండా విత్తనాలు అమ్మకాలు**

**6ఏ కేసుపై కేసు నమోదు: సిఐ రాఘవరావు**

దర్శి మేజర్‌న్యూస్. అనుమతి లేకుండా విత్తనాలు విక్రయిస్తున్న షాప్ పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కేసు నమోదు చేశారు. మండలంలో మండల రాజంపల్లిలో ఎరువుల దుకాణంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేయగా రిజిస్టర్లో స్టాక్ నిల్వ ఉన్న స్టాక్ తేడాను గమనించారు అనుమతి లేకుండా తెలంగాణ రాష్ట్రం నుండి వరి విత్తనాలు తీసుకొచ్చినట్లు గుర్తించారు అదేవిధంగా అనుమతులు లేకుండా వివిధ ప్రాంతాల నుండి విత్తనాలు తీసుకొస్తూ విక్రయిస్తుండగా విజిలెన్స్ ఆదివారం తనిఖీలు నిర్వహించారు షాప్ నిర్వాహగులపై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఎం రాఘవరావు విజిలెన్స్ ఎ.ఓ కే నాగ శివప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కే రాధా పాల్గొన్నారు.

